# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# మహబూబ్‌నగర్

గురువారం | డిసెంబర్ 14, 2023 | www.navatelangana.com




## తిమ్మినోని పల్లిలో దొంగల బీభత్సం..

- తాళాలు వేసిన 7 ఇడ్లలో చోరీ కి పాల్పడిన దొంగలు..

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. తాళాలు వేసిన 7 ఇండ్లలో చోరీ పాల్పడిన గుర్తు తెలియని దుండగులు. తిమ్మినోని పల్లి గ్రామానికి చెందిన సొంటి కృష్ణయ్య గౌడ్ ఇంట్లో 1 తులం బంగారం , 20 తులాల వెండి , కొట్టం లక్ష్మమ్మ ఇంట్లో రూ 5 వేల నగదు , బాలయ్య గౌడ్ ఇంట్లో రూ 1500 తో పాటు రౌతు రవి గౌడ్ , బండ నరసింహ , తోడేటి తిరుపతిరెడ్డి , మండే



బాలయ్య ఇండ్లలో చోరికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. చోరీలపై వెల్దండ పోలీసులు క్లూస్ టీం ను రప్పించి ఆధారాలు సేకరించారు

# ఢిల్లీపై నజర్

- మొదలుపెట్టిన కాంగ్రెస్
- అసెంబ్లీలో గెలుపుతో జోష్‌మీద కాంగ్రెస్
- టీఆర్ఎస్, బీజేపిలో సైతం ఎన్నికల వతావరణం

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి


జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలలో నాగర్‌కర్నూల్ ఎస్సీ నియోజకవర్గం. 2018 మేలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోతుగంటి రాములు ఎంపీగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన మల్లు రవి ఓడిపోయారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ నుంచి మల్లు రవి పోటీ చేసేందుకు సిద్ధమౌవుతున్నారు. మల్లురవి మొదటి నుంచి కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.1980 -82 లో కాంగ్రెస్ యువజన విభాగం నుంచి ఉమ్మడి జిల్లాకు కన్వీనర్‌గా పనిచేశారు. 1991-98లో నాగం కర్నూల్ ఎంపిగా గెలిచారు. 2008లో జరిగిన ఎన్నికల్లో జడ్చర్ల నుండి పోటీ చేసి గెలిచారు. 2009, 2014లో నాగర్‌కర్నూల్ ఎంపిగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ ఏడాది వచ్చే ఏడాది మేలో జరిగే ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ ఎంపీగా పోటీ చేయాలన్న ఆలోచనతో ముందుకు కదులుతున్నారు. అయితే ప్రస్తుత పార్లమెంటు సభ్యులు సైతం బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరి ఎంపిగా పోటీ చేస్తారన్న ప్రచారం సైతం ఉంది. అదే జరిగితే మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ఎంపిగా పోటీ చేసే అవాకాశాలున్నాయి.













**అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఇప్పుడు ఢిల్లీపీఠంపై కన్నేసింది. ఉమ్మడి జిల్లాలో 14 అసెంబ్లీ సీట్లకుగాను 12 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకొంది. ఇప్పుడు జిల్లాలో ఉన్న రెండు పార్లమెంటు సీట్లను తమ సొంతం చేసుకోవాలని కాంగ్రెస్ తహతహ లాడుతుండగా బీఆర్ఎస్ ఉనికిని కాపాడు కోవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సైతం విజయం సాధించాలన్న లక్ష్యంతో ముందుకు కదులుతోంది.**

బీజేపీ నుంచి బంగారు లక్ష్మణ్ కూతురు శృతి బరిలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక మహబూబ్‌నగర్ ఎంపీగా బీఆర్ఎస్ నుంచి మన్నె శ్రీనావాస్‌రెడ్డి గెలిచారు.కాంగ్రెస్ నుంచి వంశీచంద్‌రెడ్డి, బీజేపి నుంచి నాగం జనార్ధన్‌రెడ్డి పోటీ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ గాలి వీస్తుండటంతో వంశీచంద్‌రెడ్డి బరిలో నిలుస్తారన్న ప్రచారం ఉంది. వంశీచంద్‌రెడ్డి 2014లోనే ఎమ్మెల్యేగా గెలుపొందారు. బీజేపి అభ్యర్థి ఆచారిని 78 ఓట్ల తేడాతో ఓడించారు. ఉమ్మడి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా పనిచేశారు. 2005,2006 నుండి 10 వరకు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. 2008లో ఎఐసీసీ కార్యదర్శిగా పనిచేశారు.







2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నుండి జైపాల్ యాదవ్‌పై ఓడిపోయారు. ఎఐసీసీ ప్రధాన కార్యదర్శిగా కేసీ వేణు గోపాల్ సహాయకుడిగా పనిచేస్తున్నారు. 2023 ఆగస్టు 20 వంశీ సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులుగా పనిచేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఇతనికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వడానికే కల్వకుర్తి అసెంబ్లీ టికెట్‌ను వదలుకున్నాడనే ప్రచారం ఉంది. బీఆర్ఎస్ నుండి మరోసారి మన్నె శ్రీనివాస్‌రెడ్డి అవకాశం ఇస్తారో లేక జడ్చర్ల ఎమ్మెల్యేగా ఓడిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి అవకాశం ఇస్తారో చూడాలి. బీజేపి నుండి డికే అరుణ, ఎపి జితెందర్‌రెడ్డి ఇద్దరితో పాటు శాంతికుమార్‌ల నుండి ఎవరో ఒకరు బరిలో నిలిచే అవకాశా లున్నాయి. శాంతికుమార్ బీజేపీ నుంచి మహబూబ్ నగర్ ఎంపీగా బరిలో నిలవడానికే ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేయలేదనే ప్రచారం ఉంది.

## సాదాసీదాగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ - హన్వాడ

మండలంలో ఎంపీడీవో కార్యాలయం భవనంలో మండల పరిషత్ అధ్యక్షుడు బాలరాజు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు అధికారులు హాజరయ్యారు. శాఖల వారీగా ప్రగతి నివేదికను సభ్యుల ముందు చదివి వినిపించారు కొన్ని గ్రామాలలో మంజూరైన పనులు ఇంకా ప్రారంభం కాలేదని ఎప్పుడు ప్రారంభించాలని సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఎన్నికల కోడ్ ముగిసిందని, ఇప్పుడు పనులు ప్రారంభించుకోవచ్చని పంచాయతీరాజ్ ఏఈ సురేష్ తెలిపారు. ఉపాధి హామీ పనులు నిర్వహించిన ప్పటికీ కూలీల డబ్బులు రాలేదన్నారు. దాచుకపల్లి సర్పంచి బాలకృష్ణ రెడ్డి అడిగారు డబ్బులు చెల్లింపులు టెక్నికల్ సమస్య వల్ల ఆగిపోయాయని త్వరలోనే డబ్బులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని సభ్యులకు సమాధానం చెప్పారు. తహసీల్దార్ క్రిస్టియన్ నాయక్ మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన యువతీ యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజయ గౌడ్ జిల్లా కోప్షన్ నెంబర్ అన్వర్ మండల కో ఆప్షన్ నెంబర్ మన్నన్ రైతుబంధు సమితి అధ్యక్షులు రాజు యాదవ్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ మహమ్మదాబాద్

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాదులోని తననివాసంలోబుధవారం మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మండల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్వాసం కాదు మండల అభివృద్ధిపై శ్రద్ధ పెట్టాలి

- బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను బెదిరిస్తే సహించం
- ఎంపీపీ సుదర్శన్

నవ తెలంగాణ- మిడ్జిల్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వారం రోజులు కూడా కాలేదు అప్పుడే బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను బెదిరించి కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుంటున్నారని మిడ్జిల్ ఎంపీపీ పై అవిశ్వాసము తీర్మానం కంటే, మండల అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులు శ్రద్ధ చూపాలని ఎంపీపీ సుదర్శన్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాల్ రెడ్డి, మండల అధ్యక్షులు పాండు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీపీ ఛాంబర్ లో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మండల కాంగ్రెస్ నాయకులు అధికార అహంకారంతో మిడ్జిల్ మండలంలోని ప్రజా ప్రతినిధులను మాయ మాటలు చెప్పి బిల్లులు రాకుండా ఇబ్బంది పెడతాం ఏపని జరగనివ్వం అని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇలాంటి పనులు వారి చేతగాని తనానికి నిదర్శనమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి దక్కిందని తెలిపారు. కాని మొన్న జరిగిన ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ నాయకులు గతం మరచిపోయి అధికారం వచ్చిందని వీర్రా విగడం సరికాదు అని అన్నారు. పార్టీ కోసం పని చేస్తున్న ఎంపీపీ సుదర్శన్ పై అవిశ్వస తీర్మానం పెట్టడం వాళ్ళ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. కాని చట్టం ప్రకారం అది చెల్లదు అని కాంగ్రెస్ నాయకులు గుర్తించాలని సూచించారు. కాని అధికారాన్ని ఉపయోగించి అక్రమ మార్గాల ద్వారా చేయాలనీ చుస్తే చట్ట పరంగా వెళ్తామని అన్నారు. కక్ష రాజకీయాలు మానుకొని గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతిని పనిచేయాలని సూచించారు నిరంతరం ప్రజల కోసం పార్టీ కోసమే పనిచేస్తామే తప్ప ఎవ్వరికి లొంగమని అని అన్నారు . ఎంపీపీని బెదిరించి అక్రమ మట్టి, ఇసుక దందాలు చేసుకోవాలని చూస్తున్నారు ,కాని అవన్నీ ప్రజల సహకారంతో అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. మండలంలో పలుగ్రామాల్లో జరిగిన భూఅక్రమాలను త్వరలో బయట పెడతనని అన్నారు. ఎంపీపీ పదవి కోసం పాకులాడే వాణ్ణి కాదు గతంలో ఉన్న ఎంపీపీ రాజీనామా చేస్తేనె పదవిలోకి వచ్చాను తప్ప అక్రమంగా రాలేదు అని ఆ అవసరం కూడా తనకు లేదు అని అన్నారు.గతంలో రెండు సార్లు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలతో సంబంధం లేకుండా భారీ మెజారిటీతో నన్ను గెలిపించారు అని జీవితాంతం వారికి రుణ పడి ఉంటాను అని అన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కి మెజారిటీ రాకపోవడంతో కక్ష్యపురితంగా అవిశ్వాసం పెట్టరని అన్నారు.అంతేకాకుండా తనతో కలిసి పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలను బెదిరింపులకు గురిచేయడం సిగ్గు చేటన్నారు. పదవిలో ఉన్న లేకున్నా అందరికి 24 గంటలు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ,మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ శంకరయ్య సర్పంచ్ ,నారాయణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ లు, భాస్కర్, గోపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్ట్ కడయ్య మాజీసర్పంచ్.రఫిక్, నాయకులు బుచ్చయ్య,గోపాల్ ముదిరాజ్,రవీంద్ర, వెంకటయ్య,సైదులు,సురేష్, జంగయ్య, జగన్ గౌడు, ,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక మాఫియా పై ఉక్కు పాదం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల నియోజకవర్గంలో ఇసుక మాఫియా పై ఉక్కు పాదం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి.జడ్చర్ల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే నా పైన నమ్మకంతో నన్ను గెలిపించిన జడ్చర్ల నియోజకవర్గం ఓటర్ మహాశయులకు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నేను తీవ్రమైన జ్వరంతో బాధపడుతుంటే నియోజకవర్గానికి రావట్లేదని కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఒక్కసారైనా జడ్చర్ల నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక మాఫియా పై ప్రశ్నించాడా? దానిని ఆపగలిగాడా అని అన్నారు.నేను తీవ్రమైన జ్వరంతో ఉన్నా కూడా నిన్న నవాబ్ పేట్ మండలంలో ఇసుక మాఫియా గురించి మాట్లాడి 13 మందిపై కేసులు బుక్ చేయించి అక్కడున్న ఇసుక డంపులు సీజ్ చేయించడం జరిగిందన్నారు.నవాబ్ పేట్, రాజాపూర్ మండలాలలో ఉన్న ఇసుక డంపులన్నీ తక్షణమే అధికారులు సీజ్ చేయాలని ఆదేశించారు. లేదంటే నేనే స్వయంగా అక్కడికి వచ్చి నిలబడతాన ని హెచ్చరించారు.కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ఆర్ అండ్ బి మంత్రిగా ఎన్నికైన సందర్భంగా ఆయనను కలిసి మొదటి విడుతలో నే జడ్చర్ల నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకువచ్చి ఒక సంవత్సర కాలంలో రోడ్లన్నీ పూర్తి చేస్తామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### ఏఐజిడిఎస్‌యూ తెలంగాణ సర్కిల్ ఉపాధ్యక్షుడు జి.శంకరయ్య

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ లో పనిచేస్తున్న జిడిఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జిడిఎస్ జెసిఏ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా రెండో రోజు నాగర్ కర్నూల్ తపాల కార్యాలయం ముందు గ్రామీణ తపాలా ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐజిడిఎస్‌యూ తెలంగాణ సర్కిల్ ఉపాధ్యక్షుడు జి శంకరయ్య మాట్లాడుతూ 2016 లో గ్రామీణ తపాలా ఉద్యోగుల పని పరిస్థితులు వేతనాల పరిశీలన కోసం నియమించబడిన కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ లోని సానుకూల అంశాలను అమలు పరచకుండా డిపార్టుమెంటు కేంద్ర ప్రభుత్వం కావాలని గ్రామీణ తపాలా ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ రకాల తపాలా సేవల తో పాటు ఆసరా పెన్షన్ డబ్బు లు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల కు డబ్బులు ఏఈపిఎస్ ద్వారా మినీ ఏటీఎం లా ప్రజల అవసరాలకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందజేస్తున్న తమను కేవలం 4. 5 గంటలే పనిచేస్తున్న అదనపు ఉద్యోగులు గా గుర్తిస్తు తమకు తీరని అన్యాయం చేస్తున్నారని తెలిపారు. జిడిఎస్ లకు 8గంటలపని పెన్షన్ తో సహా అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ లో సూచించిన విధంగా సీనియర్ జిడిఎస్ లకు 12. 24 .36. సంవత్సరాలకు సర్వీస్ కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ ఆర్థికపరమైన ఉన్నతిని కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రూప్ ఇన్సూరెన్స్ ఐదు లక్షలు గ్రాట్యుటీ ఐదు లక్షలు కు పెంచాలని జిడిఎస్ సిబ్బంది సంవత్సరం లో 20 రోజులు ఇస్తున్న వేతనం కూడిన సెలవు లను 180 రోజులు దాచుకొని నగదుగా మార్చుకుని సౌకర్యం కల్పించాలని తెలిపారు. జిడీఎస్ వారి కుటుంబ మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, కమిటీ రిపోర్ట్ చేసిన విధంగా బన్సింగ్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఎన్పీఎస్ లో జిడిఎస్ కాంట్రిబ్యూషన్ 10శాతం మరో 10 శాతం కంట్రిబ్యూషన్ డిపార్ట్మెంట్ జమ చేసి తాత్కాలిక




పెన్షన్ సౌకర్యం కల్పించాలని రెగ్యులర్ జిడిఎస్ సెలవు పెట్టినప్పుడు వర్క్ లోడ్ తో సంబంధం లేకుండా సబ్స్టిట్యూట్ ను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించాలన్నారు. ఇన్సెంటివ్ విధానాన్ని రద్దుచేసి ఐపిపిబి ఆర్ పిఎల్ఐ పిఎల్ఐ ఎన్ ఆర్ ఈ జి ఎస్ మరియు అన్ని రకాల సేవింగ్ పథకాలను పని భారం లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు లక్ష్మీకాంత్ ,బాలాజీ పరమేశ్వర్ రాములు, రమాదేవి, వెంకటమ్మ, వనజ, సునిత, మౌనిక,శ్రీలత, నఫీజ్ బేగం, మల్లేష్, ఖాదర్ నాయుడు శివకుమార్, ప్రవీణ్, గోపాల్ రావు, కుర్మయ్య నర్సింహ్మాస్వామి, శివలు రాములు తదితరులు పాల్గొన్నారు.

## 14న బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ- రాజాపూర్

14న బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని భారత రాష్ట్ర సమితి రాజాపూర్ మండల యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్ తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో గురువారం ఉదయం 10 గంటలకు మన ప్రియతమ నేత జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ,గౌరవ మాజీ ఎమ్మెల్యే డా,.సి.లక్ష్మారెడ్డి గంగాపూర్ రోడ్ లోని వారి స్వగృహం వద్దకు ముఖ్య కార్యకర్తల సమావేశనికి విచ్చేయుచున్నారు. కావున బి.ఆర్.ఎస్ నాయకులు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ వింగ్ నాయకులు,అభిమానులందరు రాగలరని భారత రాష్ట్ర సమితి రాజాపూర్ మండల యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్ తెలిపారు.

## మీ సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే

**బాలానగర్ :** జడ్చర్ల నూతన శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి బుధవారం హైదరాబాదు నుండి జడ్చర్ల వెళుతుండగా బాలానగర్లో గుమ్మల్ల కృష్ణారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇంట్లో అల్పాహారం కోసం వచ్చారు. అనంతరం మండల పరిధిలోని పెద్దరేవెల్లి గ్రామస్తులు 25 మంది యువకులు అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే శ్రీశైలం కు పాదయాత్రగా వెళ్తామని మొక్కుబడి ఉండటంతో వారి పిలుపుమేరకు గ్రామానికి చేరుకున్నారు . అంబేద్కర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద మీకు నేను అండగా ఉంటాను మీ సమస్యలు పరిష్కరిస్తానంటూ హామీ ఇచ్చి పాదయాత్రకు పంపించారు. ఆయ న వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ .మాజీ మండల అధక్షులు ఆది రమణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు వెంకట్ రెడ్డి. జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి. వెంకటేశ్వర రెడ్డి, హరికిషన్ నాయక్. నరేందర్ రెడ్డి లింగారం నరసింహారెడ్డి, రాఘవేందర్. రఫిక్ ఆయన వెంట పలువురు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు ఉన్నారు.



## మంత్రి జూపల్లిని కలిసిన.. కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వీపనగండ్ల :** కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర ఎక్సైజ్ శాఖ , పర్యాటకశాఖ, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గోవర్ధనగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం కొల్లాపూర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెంటయ్య, నాయకులు బీ, వెంకట స్వామి, సుధాకర్ రెడ్డి, చుక్క కరుణాకర్, కుమ్మరి వెంకటస్వామి, సురేంద్రబాబు, భాస్కర్ రెడ్డి, సుబ్రమణ్యం, కమ్మరి స్వామి, డ్రైవర్ విష్ణు చారి, రాముడు, దర్గేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లికి శుభాకాంక్షలు



**వీపనగండ్ల :** రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి, కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావును బుధవారం హైదరాబాదులో వీపనగండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బసవరాజ్ గౌడ్, ఎస్ రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం రావడం, కొల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధికి మంత్రి పెద్దపీట వేయడం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అమలవుతాయని, ఆరు గ్యారెంటీలో రెండిటిని అమలు చేయడం జరిగిందని మిగతావి కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు మండలంలో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో పెద్దమందడికి ఆర్టీసీ సేవలు



**పెద్దమందడి :** వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి చొరవతో పెద్దమందడి మండల కేంద్రానికి ఆర్టీసీ సేవలు బుధవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. చాలా ఏళ్లుగా పెద్దమందడి మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో పెద్దమందడి ప్రజలు, విద్యార్థులు, ప్రయాణికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. పెద్దమందడి మండల కేంద్రంలోని సర్పంచ్ వెంకటస్వామి ఎమ్మెల్యే మెఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే మెఘారెడ్డి వనపర్తి డీఎంతో మాట్లాడి బుధవారం నుంచి పెద్దమందడి గ్రామాలతో పాటు మండల కేంద్రానికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దమందడి గ్రామస్తులు ఎమ్మెల్యే మెఘారెడ్డి, వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ కి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజుల్లోనే చెప్పినట్లుగా రెండు గ్యారెంటీలను అమలు చేసిందని, మిగిలిన నాలుగు గ్యారెంటీలను తక్కువ కాలంలోనే తెలంగాణలో అమలుపరుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసిందని, పెద్దమందడి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి సర్పంచి వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, వెంకటస్వామి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సింగిల్ విండో డైరెక్టర్ వాకిటి నరేష్ కుమార్, గ్రామంలోని మహిళలు ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లు సేవచేసిన క్రిస్టియన్లకు సన్మానం

**వనపర్తి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు వివిధ రంగాలలో సేవ చేసినటువంటి క్రిస్టియన్లకు ముఖ్యమంత్రి క్రిస్మస్ విందు సందర్భంగా సన్మానం చేయుటకు నిర్ణయించిందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ పద్మావతి తెలిపారు. వ్యక్తిగత విభాగంలో సామాజిక సేవ, ఆరోగ్య, విద్య, సాహిత్య ,లలిత కళలు ,ఆటలు వంటి వాటిలో ఐదు సంవత్సరాల సేవ చేసిన అనుభవం కలవారు సంస్థల విభాగంలో ఆరోగ్యం, విద్య, సామాజిక సేవలో 30 సంవత్సరాలకు తగ్గకుండా సేవ చేసిన అనుభవం కలిగిన క్రిస్టియన్లు అర్హులని తెలిపారు. ఆర్జీదారులు తమ ఆర్జీకి తగు పత్రాలు జోడించి ఈ నెల 15 వరకు జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయం రూమ్ నెంబర్ 27 నందు వ్యక్తిగతంగా వచ్చి సమర్పించాలని కోరారు మరిన్ని వివరాలకు క్రిస్టియన్ ఫైనల్స్ కార్పొరేషన్ ఫోన్ నెంబర్ 04023391067 ను సంప్రదించాలని, ఈ మెయిల్ tscmf@gmail.com, www.tscmfc.in వెబ్సైట్లు సంప్రదించాలని కోరారు.

## శైలజను చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ పోస్ట్ నుంచి తొలగింపు

**వనపర్తి రూరల్ :** మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ పోస్ట్ నుంచి నకిలీ బోనఫైడ్ సర్టిఫికెట్ సమర్పించినందువల్ల ఆ పోస్ట్ నుంచి తొలగించడం జరిగిందని డబ్ల్యూ సీడీ , ఎస్సీ వెల్ఫేర్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ పోస్ట్‌కు గతంలో దరఖాస్తు స్వీకరించడం జరిగిందని, అందులో శైలజ ఎంపిక కావడం జరిగిందని పేర్కొన్నారు. అట్టి కోఆర్డినేటర్ పోస్ట్ కు ఆమె లలిత పబ్లిక్ స్కూల్ లో చదివినట్లు స్కూల్ యాజమాన్యం వారి సహకారంతో నకిలీ బోనఫైడ్ సమర్పించారని, ఎంపిక ప్రక్రియలో భాగంగా సంబంధిత విద్యాశాఖ వారి ఎంక్వయిరీ రిపోర్టు ప్రకారం నకిలీ బోనఫైడ్ సమర్పించారని ధ్రువీకరించడమైనదని ఆ పోస్టు నుంచి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆమెను తప్పిస్తూ ఆమెపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని పోలీసు వారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు.

## నూతన ఎమ్మెల్యేకు ఘన సన్మానం



**నర్వ తంతంతంత:** మక్తల్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి శ్రీహరిని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు టీపీఎస్ చెన్నయ్య ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలుపునకు కృషిచేసి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేసి సహకరించాలన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేసుకొని గ్రామాలను మండలాన్ని ముందుకు తీసుకెళ్దాం అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో నూతన ఎమ్మెల్యేను ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి,పి జగన్ మోహన్ రెడ్డి,లక్ష్మణ్ గౌడ్,డి కృష్ణారెడ్డి,పి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు సుధాకర్ రెడ్డి, నీరజ్, డి కృష్ణారెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, శరణ్, వెంకటేశ్వర్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే



**వనపర్తి రూరల్ :** వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పెద్దమందడి మండలంలో బుధవారం ఉచిత బస్ సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అటువంటి ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సు సర్వీసును మహిళలందరూ సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. మిగతా పథకాలు తొందరలోనే అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల సర్పంచ్ వెంకటస్వామి మాజీ సర్పంచ్ నారాయణ మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య సతీష్ టైలర్ రవి మాజీ జడ్పిటిసి వేణుగోపాల్ గట్టు యాదవ్ మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సైన్స్ ఫేర్‌ను వైభవంగా నిర్వహించాలి

- ఎఫ్.ఎల్.ఎన్, ఉన్నతి, లక్ష్యా కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయండి
- విద్యా ప్రమాణాలు పెంచదానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలి
- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



**నవతెలంగాణ - వనపర్తి**

ఈ విద్యా సంవత్సరంలో వనపర్తి జిల్లాలో సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఐ.డీ. ఓ.సీ ప్రజావాణి హాల్లో జిల్లా విద్యా శాఖ అధికారి కే. నరహరి ఆధ్వర్యంలో కలెక్టర్ , మండల విద్యాధికారులు, ఆర్.సీ.ఓ లు, గురుకుల, కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపాల్, క్లస్టర్ హెడ్మాస్టర్ లు, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ లు, తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణ, విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఎఫ్.ఎల్ ఎన్, ఉన్నతి, లక్ష్యా కార్యక్రమాలు ఇప్పటి వరకు జరుగుచున్న పురోభివృద్ధిపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు దిశా నిర్దేశం చేశారు. ఈ సారి సైన్స్ ఫేర్‌ను వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించేందుకు వివిధ రకాలైన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, కమిటీ సభ్యులకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో సైనా ఫెయిర్ నిర్వహణ కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వాటర్ కమిటీ, డిస్ప్లే అండ్ ఫర్నిచర్ , డాక్యుమెంటేషన్ కమిటీ, ఫైనాన్స్ కమిటీ, ట్రాన్స్పోర్ట్, స్టేజ్ అండ్ డెకొరేషన్, జడ్జిమెంట్, డిసిప్లిన్ , ప్రైజ్ అండ్ సర్టిఫికేట్ వంటి పలు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణకు పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. డిసెంబర్ 20 లేదా 21 నుండి వారం రోజుల పాటు సైన్స్ ఫెయిర్ నిర్వహించేందుకు అవకాశముందన్నారు. అనంతరం ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో జరుగుచున్న కార్యక్రమాలను మండల విద్యా అధికారులు ఎలా పర్యవేక్షిస్తున్నారు, ఇప్పటివరకూ గుర్తించిన పురోభివృద్ధి, లోపాలు ఏమున్నాయని ఒక్కో ఎం. ఈ. ఓ వారీగా వివరాలు అడిగారు. అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఎస్. ఈ.ఆర్.టి ద్వారా ప్రవేశపెట్టిన 5వ తరగతి వరకు ఎఫ్.ఎల్.ఎన్, 6 నుండి , 9వ తరగతి వరకు ఉన్నతి కార్యక్రమం, 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు నిర్దేశించిన లక్ష్యా కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జనవరి 10 వరకు 10వ తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తిచేసి నమూనా పరీక్షలు, ప్రిఫైనల్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో, వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ సబ్జెక్ట్ లో ప్రావీణ్యత పెంచుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీ క్లాసులు నిర్వహించాలని, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం ఏ మాత్రం తగ్గకుండా డ్రాప్ అవుట్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రేరణ తరగతులు విధిగా నిర్వహించాలని సూచించారు. మూడవ శనివారం రోజున విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుదల పై నివేదికలు ఎప్పటి కప్పుడు పంపించాలని తెలియజేశారు. విద్యార్థులకు ఏకరీతి దుస్తులు అందించడంలో నిర్లక్ష్యం వహించినందుకు కలెక్టరేట్ నుండి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధ్యాయులు సైతం అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారి అనుమతి లేకుండా ఏ ఉపాధ్యాయుడైన సెలవులో పోయినట్లు తెలిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో డి. ఈ. ఓ కే. నరహరి, మండల విద్యాధికారులు, ఆర్.సీ. ఓ లు, గురుకుల, కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపాల్, క్లస్టర్ హెడ్మాస్టర్ లు, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



# సీసీరోడ్డు , అండర్ డ్రైనేజ్ పనులకు భూమిపూజ



**వనపర్తి రూరల్ :** వనపర్తి లో పలు వార్డులలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులకు బుధవారం వనపర్తి ఎమ్మెల్యే మెఘారెడ్డి భూమిపూజ చేశారు. వనపర్తి పట్టణంలోని 21 వ వార్డు 11, 14 ,22, 25 ,31, వార్డుల పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రమాణ స్వీకారం తర్వాత మొదటిసారిగా 21వ వార్డుకు వచ్చిన సందర్భంగా ఆ వార్డుకు చెందిన కౌన్సిలర్ వెంకటేశ్వర్లు సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటేష్ మేఘారెడ్డికి పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ కు శాలువాలతో ఘనంగా సత్కరించారు. వనపర్తి పట్టణంలోని 21 వ వార్డులోని కర్రమ్మ గుడిలో పూజలు నిర్వహించి సీసీ రోడ్డు నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ, ఏఈ భాస్కర్ , మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య , కౌన్సిలర్స్ వెంకటేశ్వర్లు, బ్రహ్మం , సుమిత్ర , యాదగిరి , లక్ష్మీ , రవి యాదవ్ , జయసుధ , మధు గౌడ్, సత్యం, విభూతి , నారాయణ , కో ఆప్షన్ బేగం, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు , కొండలయ్య, ఓబీసీ అధ్యక్షులు ముంబాయి మన్యంకొండ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వరకే పార్టీలు.. ఇప్పుడు అభివృద్ధి మాత్రమే : ఎమ్మెల్యే



**నర్వ :** ఎన్నికలు నిర్వహించి గెలుపొందే వరకే నా పార్టీ, మీ పార్టీ అని.. గెలుపు అనంతరం నేను మీ సేవకుడినని, అందరం కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యం అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీకిజయరాములు శెట్టి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదట్లోనే నర్వ మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి జరుపుకోవడం సంతోషం అన్నారు. నర్వ మండలంలోని మొదటగా సందర్శించాలని నేను కూడా నిర్ణయించుకున్నానని అన్నారు. కానీ కొన్ని కారణాలవల్ల కొంత ఆలస్యం కావడం జరిగిందన్నారు. త్వరలోనే నర్వ మండలంలో మళ్లీ కూడా ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల తో రివ్యూ మీటిం గ్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకొని మీటింగ్ ను ఏర్పాటు చేయాలని ఎంపీపీని, ఎంపీడీవోను ఆదేశించారు. ఆ రివ్యూ మీటింగ్ లో మండలంలోని అన్ని గ్రామాల సమస్యలను చేసిన పనుల వివరాలను ఇంకా చేయవలసిన వాటిపై మీటింగులో చర్చించుకొని ప్రణాళికను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సమావేశంలో పెద్ద కడుమూరు గ్రామ సర్పంచ్ శశిరేఖ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వము 6 గ్యారంటీలలో భాగంగా తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ద్వారా బస్సులలో సీట్ల లేవల్ ప్రయాణికులను తీసుకెళ్లాలని ప్రభుత్వం సూచించింది. మహిళలు సామర్థ్యానికి మించి ఎక్కడంతో ఇబ్బందులు ఉన్నాయి. బస్సులను పెంచి పరిమితి లోపే తీసుకెళ్లేలా చూడాలన్నారు. తక్షణమే డిపో మేనేజర్ దగ్గర మాట్లాడి సమస్య పరిష్కరించేలా చూస్తానన్నారు. అదేవిధంగా కల్వల ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి రైతులకు, గృహాలకు అందిస్తున్న విద్యుత్‌పై మార్పులు జరగలేదని అధికారిక ప్రకటన చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి ఎలక్ట్రిసిటీ ఏఈని మీకు ఏమైనా ప్రభుత్వం నుంచి ఇంత సమయం మాత్రమే విద్యుత్‌ను అందించాలని ఆదేశాలు వచ్చాయని ప్రశ్నించారు. ఏ ఈ రాజేందర్ అలాంటి ఆదేశాలు ప్రభుత్వం నుంచి ఇంతవరకు రాలేదన్నారు. విద్యుత్ లో ఎలాంటి మార్పులు జరగలేదని రైతులకు,ప్రజలకు తెలియపరచాలని ఏఈ ని ఆదేశించారు. విద్యుత్ సరఫరా గతంలో ఏ విధంగా ఉందో అంతకంటే ఇంకా మెరుగ్గా ఉంటుందని, రైతులకు విద్యుత్ పై ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. గతంలో కూడా రైతులకు ఉచిత విద్యుత్, వ్యవసా యానికి నీరు, లక్ష రూపాయల రుణమాఫీని ఏకకాలంలో చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, వైద్యానికి పది లక్షల రూపాయల సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో మిగతా వాటిని విడతలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు.అనంతరం నూతన ఎమ్మెల్యేను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్, ఆయా శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ వనజ ఆంజనేయులు గౌడ్, వైస్ ఎంపీపీ వీణావతి, పీఏసీఎస్ చైర్మన్ ఎల్ శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో సుదర్శన్ తాసిల్దార్ మల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అవినీతి జరగలేదని నిరూపించాలి..

**నర్వ :** నర్వ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో జరిగిన అవకతవకలలో అవినీతి జరగలేదని నిరూపించాలని పీఏసీఎస్ చైర్మన్ ఎల్ శ్రీనివాస రెడ్డిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశించారు. గతంలో నర్వ సొసైటీలో ఆధ్వర్యంలో చేపట్టిన వరి కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగినట్లు వివిధ పత్రికలలో, టీవీలలో చూడడం జరిగిందని, అది కూడా నా దృష్టికి రావడం జరిగిందన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వివరాలు, డబ్బులు డిపాజిట్ చేసిన తదితర వివరాల జాబితాను తయారు చేయాలన్నారు. సొసైటీలో ఒకవేళ ఎలాంటి అవినీతి జరగ లేనట్లయితే త్వరలోనే సొసైటీ ఆధ్వర్యంలో సమా వేశాన్ని ఏర్పాటు చేసి రైతులకు వివరించాలన్నారు. దీనిపై చైర్మన్ దృష్టి సారించి వివరాలను సరి చేసే విధంగా చూడాలన్నారు. ఈ వరి సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు తదితర వాటిపై దృష్టి సారించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పాలక వర్గ సభ్యులతో నుంచి త్వరలోనే సమావేశాన్ని ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు.

# వ్యర్థాలను కాల్వలో పడేయొద్దు : కౌన్సిలర్

**వనపర్తి రూరల్ :** వ్యర్థాలను కాల్వల్లో పడవేయొద్దని వార్డు కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ సూచించారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 32 వ వార్డు కేడీఆర్‌ఆ నగర్ లో ఆయన ప్రధాన మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను ప్రజల విజ్ఞప్తి మేరకు ఆ వార్డు కౌన్సిలర్ జేసీబీ తో కాలువలు పేరుకుపోయినటువంటి వ్యర్థాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన కాలువలలో సీసాలు బీరు బాటిల్ లు పాడైనటువంటి గుడ్డలు చెత్త చెదారంలను వేయవద్దని , ఇలా వేయడం ద్వారా మురికి నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లడం జరుగుతుందని, తద్వారా అక్కడ దోమలు అధిక సంఖ్యలో తయారై తద్వారా అనారోగ్యాల బారిన పడుతున్నారని , వార్డు ప్రజలు సహకరించాలని ఇంటికి వచ్చినటువంటి చెత్తను సేకరించే ట్రాక్టర్‌లో వేసి వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు.





## ఏప్రిల్ నాటికి సాగు నీరందించాలి : ఎమ్మెల్యే

- కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**వనపర్తి రూరల్ :** వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలం కర్నే తండాలో నిర్మిస్తున్న లిఫ్ట్ నుంచి వచ్చే సీజన్ ఏప్రిల్ నాటికి రైతులకు సాగు నీరందించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలోనె పనుల ప్రగతిని ఆయన అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 మార్చిలో రూ.61 కోట్లతో నిర్మాణం చేపట్టినటువంటి ఈ లిఫ్టు ద్వారా ఎత్తు ప్రాంతాల్లో ఉన్నటువంటి 4200 ఎకరాలకు సాగునీరు అందుతుందని, బిజినేపల్లి మండలం ఖిల్ల గణపురం మండలం, పెద్దమందడి మండలాలకు నీరు అందుతుందని తెలిపారు. ఖిల్లా గణపురం బ్రాంచ్ కెనాల్ నుంచి కాలువ ద్వారా నీటిని తీసుకువచ్చి ఇక్కడ నుంచి 60 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం జరుగుతుందని పేర్కొన్నారు. 70 శాతం పనులు పూర్తయ్యాయని, మిగతా పనులను ఏప్రిల్ నాటికి పూర్తి చేసి సాగునీరందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారి ఈ మధుసూదన్ రావు , డి నరేందర్ రెడ్డి, ఏఈ కమలహాసన్ , భరత్ క్వాలిటీ డి ఈ లాల్ సింగ్ , ఏ వెంకటన్న , మాజీ ఎంపీపీ కామ వెంకటయ్య , వెంకట్రావు , సాయి చరణ్ రెడ్డి, సురేష్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త నిధులు తెచ్చి భూమిపూజ చేయండి..

- మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్



**వనపర్తి :** కొత్త నిధులు తెచ్చి భూమిపూజ చేయండి.. సంతోషిస్తామని, ప్రజాస్వామ్యములో ప్రోటోకాల్ పాటించాలని ముని సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అన్నారు. బుధవారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో జీఓ 325 ద్వార ఎస్ డీ పీ నిధులు రూ.15కోట్లు తెచ్చి వివిధ అభివృద్ధి పనులకు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అన్ని వార్డులకు కేటాయించారన్నారు. ఎం.ఎల్. ఎ ప్రొటో కాల్ ప్రకారం పాలకవర్గ సభ్యులకు తెల్పకుండా కేవలం తన పార్టీకి సంబంధించిన కౌన్సిలర్స్ వార్డులో మళ్లీ భూమి పూజ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ప్రో టో కాల్ తెలిసిన ఎం.ఎల్. ఎ ఈ విధంగా వ్యవహరించడంతో ఘర్షణ వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ, నాగన్న యాదవ్, పాకనాటి, కృష్ణ, కంచె.రవి, నాయకులు ఉంగ్లామ్, తిరుమల్, మంజుల గోపాల్ యాదవ్, స్టార్.రహీమ్, గోపాల్ యాదవ్, ఐ ఐ సీ కృష్ణ, నందిమల్ల రమేష్, సంతోష్, శ్రీనివాస్ పూర్. నరసింహ, జె .ఏ .సీ వేణు గోపాల్ పాల్గొన్నారు.

## అనుబంధ సంఘాల కమిటీలను బలోపేతం చేయండి

**- వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు**

**వనపర్తి :** ఎం ఆర్ పీ ఎస్, ఎం ఎస్ పీ, ఎం ఎస్ ఎఫ్ అనుబంధ సంఘాల కమిటీలను బలోపేతం చేయాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మహాజన్ సూచించారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఎం ఆర్ పీ ఎస్, ఎం ఎస్ పీ, ఎం ఎస్ ఎఫ్ ల అనుబంధ సంఘాలతో సమీక్ష నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా అధ్యక్షులు అధ్యక్షత వహించగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సానుకూలత స్పష్టతను వివరించి వర్గీకరణపై జనవరి 17 న సుప్రీం కోర్టులో జరిగే విచారణ సానుకూలంగా జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. నెల రోజుల పాటు ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ ఎఫ్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నూతన కమిటీలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరశురాముడు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ గోపాల్ పేట మండల కన్వీనర్ శాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పెబ్బేరు మండల నాయకులు అరవింద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
గురువారం | డిసెంబర్ 14, 2023 | www.navatelangana.com

## ఎమ్మెల్యే కసిరెడ్డికి అభినందనల వెల్లువ

• నాయకులు కార్యకర్తలతో కిక్కిరిసిపోతున్న స్వగృహం



నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా సంచలన విజయం సాధించిన కసిరెడ్డి నారాయణరెడ్డి కి అభినందనల వెల్లువ మొదలయ్యింది. ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుంచి ప్రతిరోజు నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హైదరాబాదులోని ఆయన స్వగృహానికి వెళ్లి పూలమాలలు, శాలువాలతో కసిరెడ్డిని ఘనంగా సన్మానిస్తున్నారు. బుధవారం నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు కసిరెడ్డిని సన్మానించారు. పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ తో పాటు, కల్వకుర్తి మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు సన్మానించి అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కల్వకుర్తి ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో పాటు ఒకే పార్టీకి చెందిన నారాయణరెడ్డి ఎమ్మెల్యే కావడం వల్ల ఈ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే అవకాశం ఉందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. దాదాపు 8 సంవత్సరాల పాటు ఎమ్మెల్సీగా కొనసాగి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలకు సేవలు అందించిన కసిరెడ్డి నారాయణరెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించుకుని నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశారని పలువురు అభిప్రాయపడ్డారు.

## కసిరెడ్డి నారాయణరెడ్డి విజయోత్సవ ర్యాలీ..



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా సంచలన విజయం సాధించడంతో బుధవారం కల్వకుర్తి నియోజకవర్గం లో విజయోత్సవ ర్యాలీ ఎంతో ఘనంగా జరుపుకున్నారు. కడ్తాల్ మండల కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మైసిగండి, ఆమనగల్లు, వెల్దండ మండల కేంద్రాల మీదుగా కల్వకుర్తి పట్టణానికి చేరుకుంది. పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నుంచి మహబూబ్ నగర్ చౌరస్తా, బస్టాండు కూరగాయల మార్కెట్ తదితర ప్రధాన రహదారులలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కసిరెడ్డి నారాయణరెడ్డి కి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ జెడ్పీటీసి అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.



**వెల్దండ:** మండల కేంద్రంలో కల్వకుర్తి నియోజకవర్గ నూతన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ ముఖ ద్వారమైన కడ్తల్ పట్టణం నుండి ర్యాలీగా వెల్దండ మీదుగా నిర్వహించిన ర్యాలీలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీ చంద్ రెడ్డి , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ , కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి లు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రేన్ ద్వారా గజమాల ఏర్పాటు చేశారు. అంతకుముందు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ , సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ , కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి , రషీద్, హమీద్, రవీందర్ రావు,శేఖర్ ,శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## గర్భిణీలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ- కందనూలు



నేడు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో డెప్యూటీ డి.ఎమ్.ఎచ్.ఓ. లు, ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న అన్ని కార్యక్రమాల అమలును విజయవంతం చేయాలన్నారు, గర్భిణీల ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, గర్భవతులను తప్పనిసరిగా ప్రాంతీయ ఆస్పత్రులకు పంపించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వంద శాతం కాన్పులు అయ్యే విధంగ పక్కగా ప్రణాళికా ప్రకారం ముందుకెళ్లాలన్నారు, ప్రైవేట్ ఆస్పత్రిలో కాన్పు జరిగితే, ఆ సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్ దాసు,ప్రోగ్రాం అధికారులు జిల్లా కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## పల్లెల్లో మూఢనమ్మకాలు పదిలం

• హైదరాబాద్ ప్రధాన రహదారిపై క్షుద్ర పూజల కలకలం

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

మానవుడు చంద్రమండలంపై కాలు మోపి గ్రహాల గుట్టు విప్పుతున్న ఈ రోజులలో కూడా పల్లెల్లో మూఢనమ్మకాల నుండి ప్రజలు చైతన్యవంతం కావడం లేదనడానికి బుధవారం నాడు అచ్చంపేట నుండి హైదరాబాదు కు వెళ్లే ప్రధాన రహదారిపై నడింపల్లి గ్రామ పరిధిలో క్షుద్ర పూజల ఆనవాళ్లు కలకలం రేపడాన్ని నిలువెత్తు సాక్ష్యంగా పరిగణించవచ్చు. ప్రధాన రహదారిపై తల నుండి వేరు చేసిన నల్ల కోడి, నిమ్మకాయలు, బియ్యము, దీపము, కుండ, బట్టలు, గుమ్మడికాయలతో అక్కడి వాతావరణం భయానకంగా మారింది. పల్లెల్లో మూఢనమ్మకాలపై, క్షుద్ర పూజలపై అధికారులు, ప్రజాసంఘాలు ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



## హజ్ యాత్రకు ఆన్‌లైన్‌లోదరఖాస్తు చేసుకోవాలి

### -ఈనెల 20వలోపు చివరి తేదీ

నవతెలంగాణ -కందనూలు

-జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్

హజ్ యాత్రకు వెళ్లదలిచిన వారు ఈనెల 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా హాజీ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. పవిత్ర హజ్ యాత్రకు వెళ్లేవారు వారి పాస్పోర్ట్ వాలిడిటీ 31-01-2025 నాటికి ఉండాలని ఆయన తెలిపారు.

పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఆధార్ కార్డు జిరాక్స్ పాన్ కార్డు జిరాక్స్ బ్లడ్ గ్రూప్ రిపోర్ట్ కోవిడ్ 19 వ్యాక్సిన్ రిపోర్ట్ బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ తో పాటు చెక్ జిరాక్స్ పొందుపరచాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం ఏమైనా అనుమానాలు ఉంటే నాగర్ కర్నూల్ జిల్లా హస్ సొసైటీ బాధ్యులను కానీ అచ్చంపేట కొల్లాపూర్ కల్వకుర్తి పట్టణాలలోని సొసైటీ బాధ్యులను సంప్రదించాలని ఆయన కోరారు.

# ఆశ్రమ పాఠశాలలో అన్నీ సమస్యలే

• సిద్దాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల వైనం
• అవస్థలు పడుతున్న విద్యార్థులు
• మౌలిక వసతుల రూపకల్పనలో పాలకుల వైఫల్యం
• క్రమేణా తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య
• విద్యార్థులకు వసతులు కల్పించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేయాలి
• రాఘవులు, గ్రామ నాయకులు, సిద్దాపూర్ గ్రామం

నవతెలంగాణ - అచ్చంపేట / అచ్చంపేట రూరల్

అచ్చంపేట మండలంలోని సిద్దాపూర్ గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సమస్యలు నెలకొన్నాయి. విద్యార్థులకు మరుగుదొడ్ల సదుపాయం లేక ఆరుబయటనే అవస్థలు పడుతున్నారు. స్నానాలకు, దుస్తులు ఉతుకుటకు నీళ్ల సదుపాయం లేక విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. 2018 సంవత్సరంలో నిర్మించిన మరుగుదొడ్లకు నేటికీ వాటర్ కనెక్షన్ ఇవ్వనందున అవి నిరుపయోగంగా ఉండి పైకప్పులు పెచ్చులూడిపోయి శిథిలావస్థకు చేరుకున్నాయి. మేడిపండు మాదిరిగా నూతనంగా గదుల నిర్మాణం చేపట్టినా కానీ విద్యార్థుల మౌలిక వసతులైన స్నానపు గదులు, మరుగుదొడ్ల సౌకర్యంలో గిరిజన విద్యార్థుల పట్ల వివక్ష చూపిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ నుండి వచ్చే నీటిని విలువ ఉంచేందుకు నీటి సంపు గుంతనుతోవి అసంపూర్తిగానే వదిలేశారు. నీటి సంపు గుంతను పూర్తిచేసి మోటార్ బిగించినచో కొంతవరకు నీటి సమస్య తొలిగే అవకాశం ఉంది. డార్మెటరీ పైకప్పులు పెద్ద పెద్ద రంధ్రాలు పడి అస్తవ్యస్తంగా మారి విద్యార్థులకు భోజన సమయంలో ఆటంకంగా మారింది. చిన్న మరమ్మత్తుల కింద పది లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యి ఆరు నెలలు అవుతున్న ఇంకా పనులు మొదలు కాకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇకనైనా విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి వారి విద్యకు ఆటంకం కలగకుండా చూడాలని గ్రామస్తులు కోరుచున్నారు.





మారుమూలలలో ఉండే గిరిజన విద్యార్థులకు విద్యను అందించి వారిని ఉత్తమ పౌలుగా తీర్చిదిద్ది సమాజంలో వారికి ఉన్నత స్థానాన్ని కల్పించేందుకు రూపొందించబడిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కనీసం మౌలిక వసతులు కూడా కరువై విద్యార్థులు తీవ్రమైన అవస్థలకు గురి అవుతున్నారు.

### విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి



సిద్దాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో సరిపడి సిబ్బంది ఉన్న విద్యార్థుల కాలకృత్యాలకు స్నానాలకు, బట్టలు ఉతకడానికి, త్రాగు నీరు లేక మరుగుదొడ్ల నిర్వహణ భారమై విద్యార్థులు ఆరుబయటకు పోవడం వల్ల రైతుల అభ్యంతరాల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక వెంటనే విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన చేపట్టి వారిని ఆదుకోవాలని కోరుచున్నాము.

**రాఘవులు గ్రామ నాయకుడు సిద్దాపూర్**

### త్వరలోనే పరిష్కరించేందుకు కృషి



విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాము. త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తాను.

**యు. లింగయ్య, ప్రధానోపాధ్యాయులు**
**గిరిజన ఆశ్రమ పాఠశాల సిద్దాపూర్**



## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను : మంత్రి

నవ తెలంగాణ- కోడేరు

కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను అని, నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఎక్సైజ్ శాఖ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని ఎత్తం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, అంగన్వాడి భవనాన్ని ఆయన ప్రారంభించి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు



ఎల్లవేళలా అండగా ఉంటానని రోజుకో గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ప్రభుత్వం త్వరలోనే మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలలో భాగంగా రెండు గ్యారెంటీలను అమలు చేశామని ఇంకా మిగిలిన గ్యారెంటీలను తొందర్లోనే అమలు చేసి ప్రజలకు న్యాయబద్ధమైన పాలన అందిస్తామన్నారు. అనంతరం మండల పరిధిలోని కొండ్రావ్ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎత్తం గ్రామ సర్పంచ్ సాయిని వరలక్ష్మి, ఎంపీటీసీ సాయిని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు, మహేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ సైదులు, ఎంపీడీవో బాలచందర్ సుజన్, ఎస్సై శేఖర్ రెడ్డి, స్థానిక గ్రామ ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరణ చేయాలి

• గోపాల మిత్ర సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి వినతిపత్రం

నవ తెలంగాణ- కందనూలు

గోపాల మిత్రు సంఘంలో పనిచేసే వారికి పే స్కేలు వర్తింపజేసి,శాశ్వత ఉద్యోగులుగా క్రమబ దీకరణం చేయాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేశ్వర్ రెడ్డి నివాసంలో కలిసి బుధవారం వినతిపత్రం ఇచ్చారు.రాష్ట్ర పశుసంవర్ధక శాఖలో గోపాల మిత్రులుగా గత 24 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని, పశువర్ధక శాఖలో అనేకమంది క్షేత్రస్థాయి సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ప్రతి కార్యక్రమం విజయవంత చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని పశు కృత్రిమ



గర్భ ధారణ టీకాలు వేయడం పశు బీమా చేయడం ,పశు భీమ చేయడం,పశు వైద్య పర్యవేక్షణలో ప్రథమ చికిత్సలు చేయించడం, పశు గ్రాసం పెంచడం,విజయ డైరీ కార్యక్రమాలు రైతులకు అవగాహన సదస్సులు తదితర కార్యక్రమాలు విజయవంతం చేయడంలో బాధ్యతగా ముందున్నామని వారు వివరించారు. 24 సంవత్సరాలుగా అనుభవం ఉన్న మాకు మానవీయ కోణంలో ఆలోచించి మమ్మలను శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరణ చేయాలని వారు కోరారు.8 నెలలుగా జీతాలు పెండింగ్లో ఉన్నాయి అని వాటిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఉచితంగా రైతులకు సీమన్ ఇచ్చినట్లయితే పాడి పరిశ్రమ ఇంకా అభివృద్ధి చెంది తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాల్ జిల్లా అధ్యక్షుడు,జే నిరంజన్,జిల్లా ఉపాధ్యక్షుడు డి. వెంకటస్వామి,జిల్లా కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయాలి: డిహెచ్‌పిఎస్




నవతెలంగాణ- తాడూర్

పార్లమెంటుపై దాడి కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయాలి డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ లోక్ సభలో అగంతకులు చొరబడి దాడి చేయడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తక్షణం కేంద్ర హోం మంత్రి తన పదవికి రాజీనామ భరత్ మాట్లాడారు దేశభక్తిపై గొప్పలు చెప్పే బిజెపి ఆ నినాదం అడ్డగోలుగా వాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత సభ లోక్ సభ అగంతకులు చొరబడి దాడులు చేయడం సిగ్గుచేటని పార్లమెంటునే కాపాడలేని బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశాన్ని ఎలా కాపాడుతుంది ప్రజలను ఎలా రక్షిస్తుంది అని ప్రశ్నించారు. దేశాన్ని లూటీ చేయడం సంపదను దిగ మింగడం రాజ్యాంగ హక్కులను కాలరాయడం దళిత గిరిజనుల మన ప్రాణాలను భక్షించడం అడ్డగోలుగా నిత్యవసర సరుకుల ధరలు పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను పెంచడం మాత్రమే చాతనవుతుందని ఆయన విమర్శించారు. దాడి ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి కారుకులను శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ నాయకులు మహేష్, అనిల్ బాలయ్య నాని సురేష్ నరేందర్ బహుగుణ ఆంజనేయులు పాల్గొన్నారు

## చదువుతోనే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు

• జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి

నవతెలంగాణ - వంగూరు

చదువు ఉంటేనే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి అన్నారు. బుధవారం వంగూరు మండల కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క చదువు స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వం గురుకుల పాఠశాలలపై దృష్టి పెట్టడంలో విఫలమైందని అన్నారు. పిల్లల యొక్క బాగోగులు సరిగా ఉంటే చదువులో రాణించటానికి అవకాశాలు



ఉంటాయని అన్నారు. పాఠశాలలను దావకానాలను కార్యాలయాలను ప్రజా ప్రతినిధులు సందర్శించి సమస్యలను వెలికి తీయాలని సూచించారు. గతంలో కూడా కేజీబీవీ పాఠశాలకు బోరు మోటారు ఉడుకు నీళ్ల కోసం గ్లిజర్ మిషన్ మరియు ప్రస్తుతం 10 రూములకు 10 ఫ్యాన్లను బహూకరించారు. మరియు క్రీడల సామాగ్రి అగు వాలీబాల్ ,నెట్టు క్యారం బోర్డ్, మేధాశక్తి పెంపొందించడం కోసం చెస్, కో పోల్స్ త్వరలోనే ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి పాండురంగారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి శంకర్ జనార్ధన్ వేమారెడ్డి యాదయ్య శ్రీశైలం రమేష్ సత్యం రఫీ గాపూర్ దశరథం జంగయ్య తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని పరామర్శా



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట వలపట్ల కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆశీర్వాదం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బుధవారం నాడు ఆశీర్వాదం ఇంటికి వెళ్లి ఆరోగ్య వివరాలు తెలుసుకుని పరామర్శించి వారికి నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాపురం రాజేందర్, పట్టణ అధ్యక్షులు రఘురాం, స్థానిక కౌన్సిలర్ గౌరీ శంకర్, అంతటి మల్లేష్ , రాజ గోపాల్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మంత్రి జూపల్లికి శుభాకాంక్షలు



నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం(బాబు), మాజీ ఎంపిటిసి బద్దుల శ్రీనివాస్ యాదవ్, మన్నె శ్రీనివాస్ రెడ్డి, గుట్ట ఉస్మాన్ బుధవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ..



నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో కొమ్ము గోని గణేష్ గౌడ్ స్వామి ఇంట్లో బుధవారం గురుస్వామి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ప్రతిమను ఏర్పాటు చేసి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామిలు మట్ట విష్ణు గౌడ్ , సిమ్మల శ్రీనివాస్ రెడ్డి , జంగయ్య,రమేష్ , గణేష్ , మల్లేష్,శరత్,ప్రవీణ్ రెడ్డి, వంశీఅరుణ్ పాల్గొన్నారు

## పాఠశాలను డిప్యూటీ డీఈవో విచారణ

**నవతెలంగాణ వార్తకు స్పందన..?**

నవ తెలంగాణ అచ్చంపేట

పాఠశాలకు ఉపాధ్యాయులు డుమ్మ.. విద్యార్థులు హాజరు అనే శీర్షికతో బుధవారం నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారులు స్పందించారు. నవతెలంగాణ లో వచ్చిన కథనంపై విచారణ చేయాలని డిప్యూటీ డిఇఓ శంకర్ నాయక్ అప్పగించారనీ, దీంతో సోమవారం డిప్యూటీ డిఇఓ అటవీ ప్రాంతంలోని అప్పాపూర్ ఆశ్రమ పాఠశాలకు వెళ్లారు. హెడ్మాస్టర్ రామ్‌లాల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది.

## ఎమ్మెల్యేకు సన్మానం



**నారాయణపేటటౌన్ :** నూతనంగా ఎన్నికైన నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డిని బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) నారాయణపేట జిల్లా శాఖ తరపున మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మాని ంచారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి తమ సంఘం టీఎస్ యూటీఎఫ్ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే.బాలాజీ, కోశాధికారి కే.భీమయ్య, జిల్లా కార్యదర్శి వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన .. పంచాయతీరాజ్ మినిస్టిరియల్ ఉద్యోగుల సంఘం



**నారాయణపేటటౌన్ :** పంచాయతీరాజ్ మినిస్టిరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డిని బుధవారం డీసీసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్ కుమార్, మహిళా కార్యదర్శి శోభారాణి, అసోసియేట్ అధ్యక్షులు నరసింహా రెడ్డి, ఈ సీ మెంబర్ వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాస్, సుల్తాన్, ట్రెజరర్ శ్రీనివాస రెడ్డి, మరియూ సంఘం సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకర వాతావరణంలో.. విద్యాబోధన జరగాలి : కలెక్టర్



**నారాయణపేటటౌన్ :** ఆహల్లాదకర వాతావరణంలో విద్యా బోధన జరుగాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం జిల్లా విద్యాశాఖలో జరు గుతున్న విద్యా కార్యక్రమాలు, వాటి ప్రగతిని సమీక్షిస్తూ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ అమలులో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమని, తప్పనిసరిగా రోజూ రెండు పాఠశాలల్లో ఎఫ్ ఎల్ ఎన్ అమలుకు చేపట్టిన పద్ధతులను సవిస్తరంగా మానిటరింగ్ చేయాలన్నారు. ఆయా వివరాలు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ ఆప్‌లో నమోదు చేయాలన్నారు. ఉపాధ్యాయుల కరదీపికల ఆధారంగా బోధనా చేసి వర్క్ బుక్స్ రోజూ కరెక్షన్స్ చేసి, సహాయం అవసరమున్న టీచర్ సపోర్టు గ్రూప్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతీ వారం ఒక మండలంలో ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడుతానన్నారు.ఎఫ్ ఎల్ఎన్ అమలుకై ఆరు రాజీలేని సూత్రాలను తప్పనిసరిగా అమలు పర్చాలన్నారు. ఉపాధ్యాయుల డైరీ, ప్రాక్టీస్ కోసం పూర్తి సమయం ఇవ్వడం, లైబ్రరీ వినియోగం జరగాలన్నారు. ఉన్నత పాఠశాలలో నాణ్యతా ప్రమాణాల మూల్యాంకనంకు ఈ వారం నుండే ప్యానెల్ ఇనస్పెక్షన్లు చేయాలని డీఈఓను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు, రోజూ వారీ స్పెషల్ క్లాసులను, ప్రాక్టీసు టెస్టులు బాధ్యతగా పూర్తిసమయం కేటాయించాలన్నారు. చాలా పాఠశాలల్లో పుస్తకాలు, వర్క్ బుక్స్ లేకపోవడంతో డీ ఈఓ శ్రద్ధ తీసుకొని వారం రోజుల్లో అన్ని పాఠశాలల్లో అందరూ విద్యార్థులకు పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని, పక్షం రోజులకు ఒకసారి విద్యాశాఖ పై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు




**ఊట్కూర్ :** జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఉట్కూర్ బండగేరిలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ భారత న్యాయ వ్యవస్థ రాజ్యాంగం అందరికీ అందాలనే ఉద్దేశంతో డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థ వచ్చిందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా పేదలైన ప్రతి ఒక్కరూ న్యాయం పొందవచ్చని సూచించారు. అనంతరం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ అడ్వకేట్ దత్తాత్రేయ మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమని, మనం చట్టాన్ని గౌరవించినప్పుడే చట్టం మనకు మేలు చేస్తుందని, ఇది ధర్మంపై ఆధారపడిన ఉన్నదని, అందుకే ధర్మో రక్షతి రక్షితః అన్నారన్నారు. అలాగే మహిళ గ్రూప్ సీఈఓ ఆశప్ప మాట్లాడుతూ పొదుపు ఉపయోగాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పార లీగల్ వాలంటీర్స్, అన్నమ, నారాయణ, సుకన్య రజిని, నర్మద, అంజమ్మ తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి



**ఊట్కూర్ :** అసెంబ్లీ ఎన్నికల్లో సందర్భంగా పోలింగ్ స్టేషన్‌ల లో బీఎల్ఓగా విధులు నిర్వహించిన వాటికి సంబంధించిన డబ్బులు ఇవ్వాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎల్ఓ లు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా 30- 11 - 2023న దాదాపు 51 మంది బీఎల్ఓలు తమకు కేటాయించిన విధుల్లో పనిచేశామని, వాటికి సంబంధించిన డబ్బులు రాలేదని త్వరలో డబ్బులు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. ఇందుకు తహసీల్దార్ స్పందించి సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## నర్సరీ పనుల పరిశీలన



**ఊట్కూర్ :** మండలంలోని సమస్తపూర్ గ్రామంలో చేపడ్తున్న నూతన నర్సరీ పనులను ఎంపీడీవో రమేష్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విత్తనాలు నాటి ప్యాకెట్లను పరిశీలించారు. ప్రభుత్వా నిబంధనల ప్రకారం పనులు కొనసాగించాలని సూచించారు. నేమ్ ప్లేట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 23 నూతన నర్సరీ పనులు వేగవంతంగా కొనసాగుతున్నయని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు కొనసాగుతున్నాయన్నారు . ప్రతి గ్రామపంచాయతీలోని నర్సరీలో 12 వేల మొక్కలు పెంచడానికి లక్ష్యం పెట్టుకున్నట్లు వివరించారు.

## దరఖాస్తులను స్వీకరించండి

**ఊట్కూర్ :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ లిస్టులో తమ పేర్ల నమోదు కోసం దరఖాస్తు స్వీకరించాలని తహసీల్దార్ శివా శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహ సీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ అర్హులుగా ఉండి ఓటర్ జాబితాలో పేరు లేని వంటివి ఏమైనా ఉన్నాయా ఉంటే ఎన్ని ఉన్నాయి? తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ ఐడీ కార్డు ఉన్న ఓటర్ లిస్టులో పేరు లేని వాటిని గుర్తించి సరి చేయాలని మిస్ అయిన వాటిని నూతన దరఖాస్తుగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బీఎల్ఓలు పాల్గొన్నారు.



# క్రీడల్లో గెలుపోటములు సహజం

- ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి





**నారాయణపేటటౌన్ :** జీవితంలో గెలుపోటములు సహజమని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి అన్నారు. బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి అండర్- 14 బాల బాలికల వాలీబాల్ స్టేట్ లెవెల్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘని అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి ప్రారంభించారు. తొలిసారిగా నారా యణ పేటలో రెండు రోజులపాటు జరుగుతున్న ఈ రాష్ట్రస్థాయి స్టేట్ లెవెల్ మీట్‌లో రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలు ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నల్గొండ, వరంగల్, నిజామాబాద్, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాల నుంచి పది జట్ల బాలికలు, మరో పది జట్ల బాలురు పాల్గొంటున్నందుకు హర్షణీయమని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారుల నుంచి గౌరవ వందనం తీసుకొని స్టేట్ లెవెల్ మీట్‌ను ప్రారంభించారు.తను కూడా క్రీడాకారిణీనని, స్కేటింగ్‌లో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నానని, రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లోనూ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఓడిన వాళ్లంతా లూసర్స్ కాదని, గెలిచిన వాళ్లంతా విన్నర్స్ కాదని గెలుపు ఓటములు జీవితంలో ఒక భాగమేనన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రీడలకు నిలయంగా ఉందని, నారాయణపేట నియోజకవర్గంలో కూడా క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. వాలీబాల్ ఆడే క్రీడాకారుల చేతులు బలంగా ఉంటాయని, వాళ్ల భవిష్యత్ కూడా బాగుంటుందన్నారు. క్రీడలలో వాలీబాల్‌ని ఎంచు కోవడం చాలా గొప్ప విషయమన్నారు. ఒక్క వాలీబాల్ క్రీడాకారులే కాకుండా స్పోర్ట్స్ పర్సన్స్ అందరూ చాలా గట్టి వాళ్లని అన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభానికి ముందు సాంప్రదాయ నృత్యం చేసిన విద్యార్థిని ధరణి ని, లే జీమ్స్ ప్రదర్శించిన మక్తల్ జెడ్పీ పాఠశాల బాలికలను, పిరమిడ్స్ తో ఆకట్టుకున్న నారాయణపేట ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. మహబూబ్ నగర్ వాలీబాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చెన్ వీరయ్య మాట్లాడుతూ వాలీబాల్ క్రీడ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఎంతో పేరు తెచ్చిందని, సీని యర్ వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో హ్యాట్రిక్ కొట్టిందని తెలిపారు. వాలీబాల్ ఇంటర్నే షనల్ స్థాయిలో ఈ జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు పాల్గొన్నారని, ఇండియన్ జూనియర్ వాలీబాల్ టీంలో జిల్లాకు చెందిన ఒక క్రీడాకారిని తాయిలాండ్ కు వెళ్లి ఆడిందని, మక్తల్ కు చెందిన మరో అమ్మాయి కూడా జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటిందని అన్నారు. వీటితో పాటు సీఎం కప్ టోర్నమెంట్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్ కప్ గెలిచిన ఘనత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు కే దక్కిందని పేర్కొన్నారు. సభాధ్యక్షుడు, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ మాట్లాడుతూ స్టేట్ లెవెల్ వాలీబాల్ మీట్ నారాయణపేటలో జరగడం గర్వంగా ఉందని, ఇక్కడికి వచ్చిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలోను రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి గొడుగు నరసింహులు, డీవై ఎస్ ఓ వెంకటేష్, జీ సీడీ ఓ పద్మ నలిని, ఏ ఎం ఓ విద్యాసాగర్, ఎస్ ఓ శ్రీనివాస్, పిడి నెల్సన్,వ్యాయామ ఉపాధ్యాయులు సాయినాథ్, అనంతసేన, బాలరాజ్ ,వెంకటప్ప, రమణ, ఫర్వీన్ బేగంతో పాటు ఆయా జిల్లా జట్ల వాలీబాల్ కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి : ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల :** విద్యతోనే సమాజ మార్పు సాధ్యమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కోసం అదనపు స్థలం కేటాయించినందుకు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గద్వాల నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మరొక్కసారి గెలపొంది మొట్టమొదటి కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రోజు ఎప్పటికీ మరిచిపోని లేని రోజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహ కారంతో గద్వాల నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు.ప్రభుత్వ పాఠశాలలతో పాటు గురుకుల పాఠశాలలు కస్తూర్బా వంటి పాఠశాలను కూడా ఏర్పాటు చేసు కోవడం జరిగిందన్నారు. ప్రతి గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతమైన విద్య అందిస్తూ వారికి మధ్యాహ్నం భోజన సౌకర్యం కూడా కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు ఎంతో ప్రత్యేక ఉందని, ఈ పాఠశాలలో కేవలం బాలికలు మాత్రమే చదువుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా తరగతిలో ఇబ్బందిగా ఉందని ఉపాధ్యాయులు నా దృష్టికి తీసుకుని వెంటనే పక్కల ఉన్న ఆర్ఎంబీ స్థలాన్ని పాఠశాలలో కలిపి పాఠశాలకు అదనపు బిల్డింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌తో మాట్లాడి ఈ స్థలాన్ని పాఠశాలలకు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి విద్యార్థినులకు అన్ని వసతులతో నూతన ఆదనపు భవనం నిర్మాణం చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ బాలికల ఉన్నంత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నీట్, ఐఐటీ కి సంబంధించిన కోచింగ్ కూడా ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.విద్యార్థులు మంచిగా చదువుకొని త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి భవిష్యత్‌లో ప్రభుత్వ రంగంలో అగ్రస్థానంలో నిలిచి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి మీ తల్లిదండ్రులకు,మీ పాఠశాలకు, మీ గ్రామానికి గద్వాల నియోజకవర్గం మంచి పేరు ప్రఖ్యాతలు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా ప్రతి విద్యార్థి కృషి చేయాలని ఆకాంక్షించారు.పాఠశాల విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా నృత్య ప్రదర్శనను ఎమ్మెల్యే తిలకరించారు.అంతకుముందు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో ఎన్నో ఏళ్లగా గద్వాల ప్రాంతం విద్యారంగంలో వెనుకబడిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే కాకముందు నుంచి విద్యా రంగంలో విద్యార్థినుల కోసం సైకిళ్లు, డీఎల్ఎక్స్ బెంచీలు, టెన్త్ క్లాస్ మెటీరియల్స్ అదేవిధంగా నిరుద్యోగులకు కేసీఆర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుచేసి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, కౌన్సిలర్ శ్రీరాములు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ బియ్యం అప్పగించాలి

- అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్



**జోగులాంబ గద్వాల :** ఖరీఫ్ సీజన్(2022-23)కు సంబంధించి సీఎంఆం (బియ్యం) త్వరితగతిన ప్రభుత్వానికి అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ అదనపు కలెక్టర్ చాంబర్ నందు జిల్లా రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 28 రైస్ మిల్లుల యజమానులతో రివ్యూ నిర్వహించి, 2022-2023 ఖరీఫ్, రబీ సీజన్ లకు సంబంధించిన సీఎంఆర్ రైస్ ను ప్రభుత్వానికి వెంటనే అందజేయాలని అన్నారు. గడువులోగా సీఎంఆర్ రైస్ అందించని పక్షంలో మిల్లర్లపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజు మిల్లర్ల నుంచి 20 ఏసీకేలు ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. ఖరీఫ్ కు సంబంధించి వారం రోజుల్లో 100 శాతం బియ్యం సేకరణ జరిగేటట్టు చూడాలని డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లై, డీసీఎస్ఓ లను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇంతరవకు ఖరీఫ్(2022-23) సీజన్ కు సంబంధించి 68 శాతం బియ్యం సేకరణ జరిగిందని, ఇంకా 32 శాతం మిల్లర్ల నుంచి రావాలని అన్నారు. జిల్లా ఎన్‌ఫోర్స్ మెంట్ బృందంతో ప్రతి మిల్లును క్షుణ్ణంగా పరిశీలించి ఎంత ధాన్యం ఉంది. ఎంతవరకు అందజేశారో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇంతవరకు ఎలాంటి పురోగతి లేని పుటాన్ దొడ్డికి చెందిన లక్ష్మీ నరసింహా రైస్ మిల్ యజమానులకు రెండ్రోజుల్లో పురోగతి సాధించని యెడల మిల్లును సీజ్ చేయాలని డి టి కేశవ్, ఎన్ ఫోర్స్ మెంట్ డీటీ మంగమ్మ లను ఆదేశించారు. రబీకి సంబంధించిన ధాన్యం కేటాయింపుల్లో ఉన్న 34 మిల్లర్ల నుంచి డిసెంబర్ 12 నాటికి కేవలం 5 శాతం మాత్రమే బియ్యం సేకరణ జరిగిందని, రబీలో కూడా పురోగతి సాధించాలని అన్నారు. జిల్లాలో రా రైస్ కు సంబంధించిన 30 మిల్లులు పని చేస్తుండగా, బాయిల్డ్ రైస్ కు సంబంధించి 5 మిల్లులు ఉన్నాయని జిల్లా సివిల్ సప్లై అధికారి అదనపు కలెక్టర్ కు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రేవతి, జిల్లా మేనేజర్ విమల, ఎన్ ఫోర్స్ మెంట్ డీటీలు , కనకయ్య, రైస్‌మిల్లర్ల యజమానులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహాలకు.. ప్రభుత్వ ప్రోత్సాహకం అందజేత



**జోగులాంబ గద్వాల :** కులాంతల వివాహం చేసుకున్న దంపతులకు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమెహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ ప్రోత్సాహక చెక్కులను అందజేశారు.గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన సమ్రిన్‌కీ వారికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహకంగా రూ. 2లక్ష 50 వేలు రుపాయులు చెక్కును అందజేశారు. గద్వాల టౌన్ చెందిన కి పుష్పాలత భర్త శివ కుమార్‌కి ప్ర భుత్వం తరపున ప్రోత్సాహకంగా వచ్చిన రూ. 2లక్ష 50 వేల చెక్కును అందజేశారు. గద్వాల టౌన్ చెందిన దీపిక తండ్రి చంద్రయ్యకి ప్రభుత్వం తరపున ప్రోత్సాహకంగా రూ. 2లక్ష 50 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, ఎంపీపీ విజయ్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు తూం కృష్ణ రెడ్డి, వెంకటన్న గౌడ్, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లుగా నమోదు చేసుకోండి : తహసీల్దార్లు

**ఉండవల్లి :** 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఉండవల్లి తహసీల్దార్ వెంకటరావుచ, మానవపాడు తహసీల్దార్ మహ్మద్ జుబేర్. పేర్కొన్నారు. బుధవారం ఉండవల్లి తహసీల్దార్ కార్యాలయంలో బూత్‌లెవల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు సరి చేసుకోవడానికి అవకాశం ఉన్నదని పొర పాట్లు జరగకుండా ఓటు హక్కును కోల్పోకుండా పూర్తిస్థాయిలో నమోదు చేసుకునేందుకు అవకాశం ఉన్నదని తెలిపారు. బూత్‌లెవల్ అధికారులు పర్యవేక్షణ చేసి యువతీచ, యువకుల పేర్లు నమోదు చేయాలని కోరారు. పేర్లు నమోదులో మార్పులు చేర్పులు వంటి అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ ఖాజా బేగం, సీనియర్ అసిస్టెంట్‌లు , బీఎల్వోలు, సర్దార్ , సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**అలంపూర్ :** జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను బుధవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు దర్శించుకున్నారు. వారికి ఆలయ కార్య నిర్వాహణాధికారి పురేందర్ కుమార్ సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ వస్త్రాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే విజయుడు నూతన కారుకు పూజలు నిర్వహించారు.

## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి సన్మానం



**ధన్వాడ :** మండలంలోని పాతపల్లి గ్రామానికి చెందిన అభిమాన నాయకులు బుధవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు పాత పల్లి నరసింహ, అందేరి ఎల్లప్ప , తిరుమలేష్ తమ గామాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

## పేకాట స్థావరంపై దాడీ..

- నగదు, సెల్‌ఫోన్‌లు, బైక్‌ల సావధీనం



**ఊట్కూర్ :** పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తుల వద్ద నుంచి రూ.15,350/- రూ.,5 సెల్ ఫోన్స్,6 బైక్స్ స్వాధీనం చేసుకున్న సంఘటన మక్తల్ పట్టణ శివారులో చోటుచేసుకుంది. మక్తల్ ఎస్ఐ పార్వతులు తెలిపిన వివరాలు ప్రకారం .. మక్తల్ పట్టణం శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. ఏడుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి రూ.15,350/- రూపాయలు, 05 సెల్ ఫోన్లు, 06 బైకులను, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## దళితుల ఆకాంక్షలు నెరవేర్చాలి




**జోగులాంబ గద్వాల :** గత ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని, వాటిని నూతన ప్రభుత్వం చిత్తశుద్ధితో దళితుల ఆకాంక్షలు నెరవేర్చాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మారెన్న కోరారు. బుధవారం గద్వాల సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికైన రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల దళిత కుటుంబాలకు మూడెకరాల చొప్పున భూమి పంచుతామని తొలి సంతకం చేసిన పూర్తిస్థాయిలో భూ పంపిణీ జరగలేదని విమర్శించారు. పైగా దళితులకు తరబడి ఉన్న అసైన్డ్ భూములను బలవంతంగా లాక్కున్నారని అన్నారు. దళిత బంధు పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తూ అర్హులకు అందరికీ ఇవ్వాలన్నారు. దళితుల విద్య వైద్యం పై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. ఇండ్లు లేని దళిత కుటుంబాలకు ఇండ్లు నిర్మించాలని , పెండింగ్లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సబ్సిడీ విడుదల చేయాలని , రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, జిల్లా కార్యదర్శి పరజ్యోతి రాష్ట్ర కమిటీ సభ్యులు విజయ్ కుమార్ , ఆంజనేయులు , సవరణ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట
గురువారం డిసెంబర్ 14.2023 www.navatelangana.com

## పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలం పిరట్వానిపల్లి గ్రామపంచాయతీ లో ఉన్న పిరట్వానిపల్లి తండా కి ప్రత్యేక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని బుధవారం ఉప్పునుంతల తహసిల్దార్ పాండు నాయక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రానికి వెళ్లాలంటే మూడు కిలోమీటర్లు పోవాల్సి వస్తుందని ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది 70 కుటుంబాలు 250 మంది ఓటర్లు ఉన్న తండాలో ప్రభుత్వ బడి కూడా మంచి ఉపయోగంగా ఉంది కనుక మా తండాలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి,లక్కీ రామ్,లాల్ కిషన్, కిషన్ పాల్గొన్నారు.

## చెరుకు రైతులను ఆదుకోవాలి

నవ తెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండలం పరిధిలోని పామి రెడ్డి పల్లె గ్రామానికి చెందిన శ్రీకాంత్, చిన్నారెడ్డిలకు చెందిన పది ఎకరాల చెరుకు పంట, విద్యుత్ షార్ట్ సర్క్యూటి తో పంట కాలిపోయినది ,కావున అట్టి చెరుకు రైతులను ఆదుకోవాలని ఉమ్మడి జిల్లా చెరుకు రైతుల సంఘం అధ్యక్షులు రాజన్న ఒక ప్రకటనలోపేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 10 ఎకరాల చెరుకు పంట కాలిపోయినది ,అదేవిధంగా డ్రిప్ పైపులు కూడా కాలిపోవడం జరిగింది. దాదాపు రెండు లక్షల దాకా నష్టం జరిగిందని, కాలిన చెరుకుకు టన్నుకు 100 నుంచి 200 రూపాయల దాకా రైతుల నుండి తీసుకుంటారు, ఈ డబ్బులు కట్టేయకుండా మొత్తం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయగలరని కృష్ణవేణి యాజమాన్యం ను చెరుకు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజన్న ,జిల్లా నాయకులు అరుణ్ కుమార్ జోన్ నాయకులు రాజేందర్ గౌడ్, కృష్ణారెడ్డి రైతులు కుమార్ ,శ్రీకాంత్ ,తిరుమల రెడ్డి ,తదితరులు కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డి దగ్ధం





నవతెలంగాణ-కుల్కచర్ల / చౌడాపూర్

ప్రమాదవశాత్తు గడ్డి దగ్ధమైన ఘటన చౌడాపూర్ మండలం మరిక ల్ గ్రామంలో బుధవారం చోటుచేస్తుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...మరికల్ గ్రామానికి చెందిన బండ రామయ్య పశువుల కోసం వరి గడ్డిని కొనుగోలు చేసి అతని పొలానికి ట్రాక్టర్‌లో తరలిస్తుండగా అం తంపల్లి గ్రామ సమీపంలోని విద్యుత్ వైర్లు తగలడంతో ఒక్కసారిగా మం టలు అంటుకున్నాయి. పశువుల కోసం తీసుకెళ్తున్న గడ్డి దగ్ధం కావడం తో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. రూ.10 వేలు వరకు నష్టం జరిగిం దని ప్రభుత్వం తనని ఆదుకోవాలని కోరాడు.

## అక్రమ నిర్మాణం కూల్చివేత

- రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 212/1లోని ప్రభు త్వ భూమిలో నిర్మించిన అక్రమనిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు బుధవా రం కూల్చివేశారు. రెవెన్యూ అధికారులు ఎన్నికల సమయంలో బిజీగా ఉన్న సందర్భంలో కబ్జాదారులు ప్రభుత్వ భూమిలో ప్రికాస్ట్ వాల్‌తో పాటు గదులు నిర్మించారు. రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పం దించిన రెవెన్యూ అధికారులు ఆర్ఐలు భిక్షపతి, నయీముద్దీన్‌లు జేసీబీ సహాయంతో కూల్చివేశారు.

## డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కొత్తకురుమ సత్తయ్య

నవతెలంగాణ-తుర్కయంజాల్



డీసీసీబీ చైర్మన్‌గా కొత్తకుర్మ సత్తయ్య నాంపల్లి కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించా రు. తన కార్యాలయంలో పలువురు నాయకులు, అధికారులు కలిసి పుష్ప గుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజక వర్గం నుచ్చి మొదటి సారిగా జిల్లా చైర్మెన్‌గా కొత్తకుర్మ సత్తయ్య ఎన్నిక కావడం పట్ల పలువరు ఇబ్రహీం పట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు, వారి అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య మాట్లాడతూ.. జిల్లా రైతులకు తన వంతు సహాయ, సహ కారాలు అందిస్తానని, సేవ చేయడం కోసం అన్నివేళలా ముందుంటానని తెలిపారు. తన ఎన్నిక పట్ల సహకరించిన జిల్లా మాజీ మంత్రిలు సబిత మ్మకు, పట్నం మహేందర్ రెడ్డికి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌కి, బీఆర్ఎస్ జిల్లా ఎమ్మెల్యేలకు, సీనియర్ నాయకులకి, డీసీసీబీ డైరెక్టర్లకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రవాణా రంగ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

- తెలంగాణ పబ్లిక్ ప్రయివేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జాజాల రుద్రకుమార్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వలన రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల పై దీని ప్రభావం తీవ్రంగా పడిందని ప్రభుత్వం రవాణా రంగ కార్మికులను ఆదు కోవాలని తెలంగాణ పబ్లిక్ ప్రయివేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరే షన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జాజాల రుద్ర కుమార్, ఉపాధ్యక్షులు కాలే రాజు అన్నారు. బుధవారం ఆటో కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమా న్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగం పై 50 లక్షల మంది రవాణా రంగ కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. వీరి సంక్షేమాన్ని ఏమాత్రమూ పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచితబస్సు ప్రయాణం పేరుతో మహాలక్ష్మి పథకం ప్రారంభించడం వల్ల రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 50 లక్షల మంది కార్మికులు రోడ్డు న పడ్డారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామాయ మార్గాలు చూపించాలని ఓలా ఉబర్ యాప్ రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కమిషన్ లేకుండా ప్రభుత్వమే కేరళ తరహా రవాణా రంగం కార్మికులకు యాప్ తీసుకురా వాలని వారు డిమాండ్ చేశారు. పెట్రోల్ రేటును ప్రభుత్వం వెంటనే తగ్గించాలని వారన్నారు. వేల రూపాయలు అప్పులు తీసుకొని వచ్చి ఆటో నడుపుతున్న కార్మికుల బతుకులు దుర్భరం అవుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో సంవత్సరానికి ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు తెలిపారు. రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకూ పోరాడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇమ్రాన్ భాయ్, కాలేజ్, సమీర్ శంకర్ మోహన్, వీరేష్ నాయక్, తులసి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# హ్యాపీ హ్యాపీ ఫ్రీ జర్నీ

- జిల్లాలోని 4 డిపోలు
- 1 లక్ష 93 వేల 66 మంది మహిళలు ఉచిత ప్రయాణాలు
- ప్రయాణికులు సంతోషంగా ఉంది.
- ఉపయోగించుకోవాలి : నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ దేవరాజ్



**ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం మధ్యాహ్నం 'మహాలక్ష్మి' పథకాన్ని ప్రారంభించగా నాగర్ కర్నూలు జిల్లావ్యాప్తంగా మహిళల ప్రయాణికులు సంతోషంగా తమ ప్రయాణాలను కొనసాగిస్తున్నారు.**

నవతెలంగాణ - కందనూలు

పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో..పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని వెల్లడించింది. నాగర్ కర్నూలు జిల్లా పరిధిలోని అన్ని డిపోల నుండి నడిచే పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్‌ల్లో మహిళల ఉచిత ప్రయాణం దిగ్విజయంగా కొనసాగుతుందని ఆర్టీసీ ఆర్ఎం శ్యామల తెలిపారు. మహిళలతో పాటు బాలికలు, విద్యార్థినులు, థర్డ్‌జెండర్‌లు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చని ఆమె పేర్కొన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ మార్గదర్శకాలను ఆమె వివరించారు. ఉచిత ప్రయాణంతో బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశమున్నందున, బస్‌స్టేషన్ల నిర్వహణపై దృష్టి సారించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఉచిత ప్రయాణం అమలులో సిబ్బంది క్రమశిక్షణతో వ్యవహరించాలని, ఓపిక, సహనంతో విధులు నిర్వర్తించాలని ఆర్ఎం సూచించారు. 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని ఆర్ఎంఓ శ్యామల కోరారు.



**డిపోల వారీగా మహిళ ప్రయాణాల వివరాలు**

అచ్చంపేట డిపో పరిధిలో 6164 మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయగా పదో తేదీ ఆదివారం 18426 మంది మహిళ ప్రయాణాలు ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణించారు. కల్వకుర్తి డిపో పరిధిలో 9వ తేదీ నాడు 6951 మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయగా పదో తేదీ ఆదివారం 22141 మంది మహిళ ప్రయాణాలు ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణించారు.కొల్లాపూర్ డిపో పరిధిలో 9వ తేదీ నాడు 6010 మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయగా పదో తేదీ ఆదివారం 13743 మంది మహిళ ప్రయాణాలు ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణించారు.నాగర్ కర్నూల్ డిపో పరిధిలో 9వ తేదీ నాడు 7990 మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయగా పదో తేదీ ఆదివారం 11641 మంది మహిళ ప్రయాణాలు ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణించారు. నాలుగు డిపోల పరిధిలో సోమవారం 1 లక్ష మంది మహిళలు ప్రయాణం చేసే అవకాశం ఉందని, బస్సుల్లో మహిళల ప్రయాణ రద్దీని పరిశీలించగా అంచనా వేస్తున్నట్లు ఆమె తెలిపారు.

**తెలంగాణ పొలిమేర వరకు..**

ఈ ఫ్రీ జర్నీ ఎన్ని కిలోమీటర్లు అన్న సందేహం అవసరం లేదు. ఎందుకంటే ఎన్ని కిలోమీటర్లు అయినా ఉచితమే. తెలంగాణ పొలిమేరల్లో ఉన్నంతవరకు ఏ మహిళకైనా టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేదు. ట్రాన్స్‌జెండర్లకు కూడా అవసరం లేదని తేల్చేశారు. ఏపీకి వెళ్లే తెలంగాణ బస్సుల్లో ఎక్కే మహిళలకు టికెట్ ఉచితమే, కాకుంటే తెలంగాణ రాష్ట్ర పొలిమేరల వరకు మాత్రమే. ఆ తర్వాత టికెట్ తీసుకోవాల్సి ఉంటుందని ఆమె చెప్పారు.



**కండక్టర్లకు సూచనలు.. ఈ పథకం అమలు వేళ..**

ఆయా డిపోల మేనేజర్లు ఆర్టీసీ బస్టాండ్ లో ఉంటూ ఆర్టీసీ సిబ్బందికి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరగడం వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించడంతో పాటు ఎలాంటి విసుగును ప్రదర్శించకుండా బాధ్యతతో వ్యవహరించాలని ఆర్టీసీ ఉద్యోగులకు హితబోధ చేశారు. అంతేకాదు మొదటివారం, పది రోజుల వరకు కూడా ఎలాంటి ధ్రువీకరణ పత్రాలను అడగాల్సిన అవసరం లేదని కండక్టర్లకు సూచించారు.

**ఉచితంగా తీసుకెళ్తున్నాం**

కాబట్టి సిబ్బంది నోటికి వచ్చినట్లుగా మాట్లాడొద్దని పదేపదే సూచించినట్లు నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ దేవరాజ్ పేర్కొన్నారు.

### ఉచితంగా ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించింది

మాది చిన్నంబావి గ్రామం రాష్ట్ర ప్రభుత్వం టిఎస్ఆర్టిసి లో మహిళలకు ఉచితంగా ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించింది. నేను మా ఊరు నుంచి నాగర్ కర్నూల్ కు వచ్చాం. ఉయ్యాలవాడ గ్రామంలోని మహాత్మజ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల గురుకుల కళాశాల లో మా అమ్మాయి చదువుతుంది. మా అమ్మాయి ని చూసేందుకు గతంలో నేను ఒక్కదాన్నే వచ్చేది ఇప్పుడు మా అత్తగారితో సహా వచ్చాను.

ప్రయాణికురాలు, ఉమాదేవి




### మధ్యతరగతికి మేలు..

మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా బాగుంది. నిత్యం ఆటోలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. దీని వల్ల ఆర్థికంగా కొంత మేలు జరుగుతుంది. విద్యార్థినులకు, మహిళా ఉద్యోగులకు, ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసే మధ్యతరగతివారికి ఎంతో మేలు. స్కీం మధ్యలోనే నిలిపివేయకుండా నిరంతరం కొనసాగించాలి.

శ్రావణి, విద్యార్థిని

### జడ్చర్ల నుంచి నాగర్ కర్నూల్ వరకు వచ్చాను

ఫ్రీ జర్నీతో మా తల్లిదండ్రులను కలుసుకుని మాట్లాడి తిరిగు ప్రయాణము అవుతున్నాను. ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణము కల్పించడం హర్షదాయకం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

ప్రియాంక గృహిణి.



### శ్రీశైలం పుణ్యక్షేత్రాలకు వెళ్తున్నా..

మాది గుమ్మకొండ. మేం అందరం కలిసి శ్రీశైలం కు మొక్కు చెల్లించుకునేందుకు వెళ్తున్నాం. బస్సులో టికెట్ లేకుండా ఫ్రీగా వెళ్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది.తర్వాత వేములవాడ వెళ్తాం బస్సులో ఎక్కడికైనా టికెట్ లేకుండా వెళ్లేందుకు ప్రభుత్వం బాగా చేసింది. పైసలు కూడా మిగులుతాయి.

భీమమ్మ, ప్రయాణికురాలు

### ఉపయోగించుకోవాలి..

మహిళలకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నది. పేద మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది. మహిళలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఏదైనా గుర్తింపుకార్డు చూపించాల్సి ఉంటుంది. పల్లెవెలుగు, ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు.

నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ దేవరాజ్

## వచ్చే ఏప్రిల్ నాటికి రైతులకు సాగునీరు అందించాలి

- కర్నే తాండ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలన
- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



నవతెలంగాణ -పెద్దమందడి.

వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం కర్నే తండాల్లో నిర్మిస్తున్న కర్నే తండా లిఫ్ట్ నుంచి వచ్చే సీజన్ నాటికి రైతులకు సాగునీరు అందించాలని అధికారులు పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు. క్షేత్రస్థాయిలోనే లిఫ్ట్ పనుల ప్రగతిని అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 మార్చిలో 61 కోట్లతో నిర్మాణం చేపట్టిన ఈ లిఫ్ట్ ద్వారా ఎత్తు ప్రాంతాల్లో ఉన్న 4200 ఎకరాలకు సాగునీరు అందుతుందని, బిజినపల్లి మండలం, ఖిల్లా ఘణపురం మండలం, పెద్దమందడి మండలాలకు సాగునీరు అందుతుందని ఆయన అన్నారు. ఖిల్లా గణపురం బ్రాంచ్ కెనాల్ నుంచి కాలువ ద్వారా నీటిని తీసుకువచ్చి అక్కడ నుంచి 63 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దాదాపు 70% పనులు పూర్తయ్యాయని మిగతా పనులను పూర్తిచేసి వచ్చే ఏప్రిల్ నాటికి రైతులకు సాగునీరు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఈఈ మధుసూదన్ రావు, డిఈ నరేందర్ రెడ్డి, ఏఈ కమలహాసన్, భరత్, క్వాలిటీ డిఈ లాల్ సింగ్, ఏఈ వెంకటన్న మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, వెంకట్రావు, సాయిచరణ్ రెడ్డి, సురేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'అభయహస్తం'కు ముఖ్యమంత్రి అభయం

నవతెలంగాణ-మర్పల్లి

కొంతకాలంగా టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన అభయ హ స్తం పథకాన్ని తిరిగి యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని తెలంగాణ సెర్ఫ్ ఐకేపీ(ఇందిరా క్రాంతి) పథకం బీమా మిత్రల ఉద్యోగుల సంక్షేమ సంఘం, రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. సచివాలయంలో రాష్ట్ర కమిటీ తరపున రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు యానాల అనిలారెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్ష రాలు ఎస్.నరసమ్మలతో కూడిన ప్రతినిధి బృందం ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీఎంకు సమర్పిం చారు. తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ఫ్ బవతీజా ఆధ్వర్యం లో పనిచేస్తున్న బీమా మిత్రల తరపున అభయహస్తం పథకాన్ని పునప్రారంభం గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ఆ పథకం వల్ల స్వయం సహాయక సం ఘాల మహిళలకు, వాళ్ల కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఫలితంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు అభయ హస్తం ద్వారా నిరుపేదలైన మహిళలకు ఇన్సూరెన్స్ ఇతర అనేక సదుపాయాలు, స్కాలర్షిప్‌లు సైతం అందుబాటులో ఉండేవని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అభయహస్తం లబ్దిదారులు ఎవరైనా చనిపోతే దహన సంస్కారం ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయం కింద వేల రూపాయలు కాల్ సెంటర్ నుంచి సమా చారం అందిన వెంటనే ఆ కుటుంబాన్ని వెరిఫై చేసి బీమా మిత్రల ద్వారా సేవలందించే వెసులుబాటు ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఈ నేప థ్యంలో ప్రభుత్వం రూ.10 వేలకు ఈ మొత్తాన్ని తక్షణసాయం కింద పెం చాలనే డిమాండ్ కూడా పెండింగ్‌లో ఉందన్నారు. మహిళలకు ఉన్న ఒకే ఒక్క అభయహస్తం పథకాన్ని అసెం బ్లీలో అప్పటి సీఎం కేసీఆర్ ఏకగ్రీవ తీర్మానం ద్వారా అకారణంగా రద్దు చేశా రని సీఎం దృష్టికి తెచ్చారు. అభయహస్తం పేరులో హస్తం అనే పదం ఉన్నం దువల్లనే జీర్ణించుకోలేక కేసీఆర్ పేద మహి ళలకు అన్యాయం చేశారని వారు రేవంత్ రెడ్డి వద్ద ఆరోపించారు. అభయహస్తం పథకాన్ని అప్పటి సీఎం కేసీ ఆర్ 2020 మార్చి 21న రద్దు చేశారన్నారు. ఈ స్కీములను రద్దు చేయడం వల్ల స్వయం సహకార సంఘంలో ఉన్న ప్రతి మహిళకూ అన్యాయం జరుగు తున్నదని రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అభయ హస్తాను రద్దు చేసినప్పు డు, తాము బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించామన్నారు. అయితే దీని స్థానంలో ఇంకొక కొత్త పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పి మాట తప్పారన్నారు. స్వయం సహకార సంఘంలో ఉన్న ప్రతి మహిళకు, వారి భర్తలకు బీమా ఇన్సూరెన్స్ కల్పించి ప్రతీ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు.బీమా మిత్రల ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున తమ డిమాండ్లకు సంబంధించి అభయహస్తాన్ని తిరిగి ప్రారంభించాలని వినతిపత్రం సమర్పించిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.తమ విన్నపాన్ని మన్నించి పాజిటివ్‌గా స్పందించినందుకు అని లారెడ్డి, నర్సమ్మలు రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల పాలిట వరం యెలిశాల రవి

- యెలిశాల రవి ప్రసాద్
- కొడంగల్ లో ఘనంగా యెలిశాల రవిప్రసాద్ జన్మదిన వేడుకలు
- ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ
- ఖాద్రీ హెూండా ఎండీ సయ్యద్ మునీర్

నవతెలంగాణ-కొడంగల్

ఆ పన్నుల పాలిట వెలిశాల రవి ప్రసాద్ వరమని కొడంగల్ ఖాద్రీ హెూం డా ఎండి సయ్యద్ మునీర్ అన్నారు. కొడంగల్‌లోని యెలిశాల రవి ప్రసాద్ జన్మ దిన వేడుకల సందర్భంగా ఖాద్రి హెూండా షోరూమ్‌లో యెలిశాల రవి ప్రసాద్ జన్మదిన వేడుకలు నిర్వహించి కొడంగల్ ప్రభుత్వ ఆస్పత్రి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఖాద్రీ హెూండా ఎండి సయ్యద్ మునీర్ మాట్లాడుతూ..ఆర్థిక సమస్యలతో ఏ ఒక్కరూ చదువుకు దూ రం కావద్దనే తపనతోనే అనారోగ్యానికి గురైన ఏ ఒక్కరూ పేదరికం కారణం గా ప్రాణాలు కోల్పోయి కుటుంబానికి శోకం మిగిల్చవద్దని యెలిశాల రవి ప్రసా ద్ ఆరాటమన్నారు. చదువుకొని వారికి ఇతర రంగాలలో శిక్షణ కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపాలన్న ఆశే రవి ప్రసాద్ సేవా నాయకుడిగా మా ర్చిందన్నారు. ఆయన సంపదలో ప్రతి ఏటా పేదలకు వెచ్చించాలనే నిర్ణయం తో ఆపన్నుల పాలిట వరంగా మారాడు అన్నారు. విద్య, వైద్యం, యూత్ ఎంపవ ర్మెంట్ అంశాలే ప్రధాన ఉద్దేశంగా ముందుకెళ్తున్నారని, విద్యార్థు లను డ్రాపోర్ట్స్ నిర్మూలన దిశగా అడుగులు వేస్తున్నారన్నారు, వై ఆర్ పి ఫౌండేషన్ స్థాపించి తొలి దృష్టి విద్యారంగంపై పెట్టి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారన్నా రు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ మామూలు మార్కుల తో ఉత్తీర్ణుల వడం, లేదంటే ఫెయిల్ అయి కెరీర్‌ను నాశనం చేసుకోకుండా వారికి స్కిల్ డెవ లప్మెంట్ అందించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇంపాక్ట్ పేరుతో గంప నాగేశ్వ రరావు లాంటి వ్యక్తిత్వ వికాస నిపుణులతో పాటు పలువురు ప్రొఫెసర్లతో అవ గాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఆపన్నులకు సాయం చేసే యెలి శాల రవి ప్రసాద్ మరెన్నో జన్మదినాలుజరుపుకోవాలని ఆకాంక్షించారు. శేఖర్, మేనేజర్ నర్సింగ్, అవినాష్ గౌడ్,ఖాజా సలీం, శ్రీను, శివ తదితరులున్నారు.

